WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 2 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 274 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

2



## నూతన సంవత్సరం... ఆలయాలకు పోటెత్తిన భక్తులు

2

# నా మీద పెట్టింది.. లొట్టపీసు కేసు



ఈ ఫార్ములా కేసులో జడ్జి ప్రశ్నలకు ఈడీ దగ్గర సమాధానమే లేదు

ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు

అసలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రేనా

మీడియా సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు

హైదరాబాద్ జనవరి 1(నిఘా న్యూస్) కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు, కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని, తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. పాపం నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు అంటూ సెట్కెర్ విసిరారు. రూ. 600 కోట్ల ..మిగతా 2లో



## 1350 రూపాయలకే 50 కేజీల ఎరువుల బస్తా

రైతులను ఆదుకోవడానికి


కేంద్రం 3,850 కోట్ల ప్యాకేజీని ఆమోదించింది

కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 1 (నిఘా న్యూస్) దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 50 కేజీల డీఏపీ ఎరువుల బస్తాను 1350 రూపాయలకే అందించనున్నట్లు ప్రకటించింది కేంద్రం. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. 2025, జనవరి ఒకటో తేదీన రైతులకు శుభవార్త అని వివరించారు కేంద్ర మంత్రి. ఇప్పటి వరకు మార్కెట్ లో 50 కేజీల డీఏపీ ఎరువుల బస్తా 1350 రూపాయలే ఉంది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి డీఏపీ ఎరువుల బస్తాపై 300 రూపాయలు పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. అంటే ఇక నుంచి కొనుగోలు చేసే డీఏపీ 50 కేజీల ఎరువుల బస్తా 1650 రూపాయలు కానుంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. డీఏపీ ఎరువుల బస్తాపై ఆయా కంపెనీలు పెంచుతున్న 300 రూపాయల ధరను.. కేంద్రమే సబ్సిడీ రూపంలో ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 2024లో ఉన్న ధర 1350 రూపాయలకే రైతులకు అందించనున్నట్లు స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం. రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 3,850 కోట్ల వరకు ప్రత్యేక ప్యాకేజీని ఆమోదించింది. ఈ ఆర్థిక సహాయం డై-అమ్మోనియం ఫాస్ఫేట్ ఎరువుల ధరను 50 కిలోల బస్తాకు రూ. 1,350గా నిర్వహించడం ..మిగతా 2లో

## ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్

తప్పుడు పనులు చేయొద్దని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇస్తున్నాం




- ప్రజల ఆలోచనల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం
- కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం మాత్రమే గెలవాలి
- అమరావతి పూర్తయితే ఏపీలోనే సినిమాల నిర్మాణం
- గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం
- చరిత్రను తిరగ రాసిన 2024వ సంవత్సరం
- ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు

అమరావతి జనవరి 1(నిఘా న్యూస్) ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్ చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు. ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ ..మిగతా 2లో



విశాఖ జైల్లో సెల్ ఫోన్లను

## పాతిపెట్టిన ఖైదీలు

విచారణ ప్రారంభించిన వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ

విశాఖపట్నం జనవరి 1(నిఘా న్యూస్) వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు 4అడుగుల లోతులో పాతి పెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ ..మిగతా 2లో



## సైబర్ నేరాలకు అడ్డాగా వాట్సాప్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నివేదికలో వెల్లడి

2

మేడ్చల్, షామీర్ పేటకు...

## మెట్రో పొడిగింపునకు గ్రీన్ సిగ్నల్

డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హెచ్ఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



2



## చిత్తూరులో ప్రారంభమైన జల్లికట్టు

చిత్తూరు జనవరి 1 (నిఘా న్యూస్) సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జల్లికట్టు సంబరాలు ఏపీలో ముందుగానే ప్రారంభమయ్యాయి. బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రారంభం కాగా నెలరోజుల పాటు కొనసాగ నున్నాయి. తమిళనాడు సంస్కృతిలో భాగమైన జల్లికట్టు సమీప జిల్లాల వాసులు కూడా కొన్నేళ్ల నుంచి జల్లికట్టు ప్రారంభించారు. ప్రతి యేట జనవరి ఒకటవ తేదీన ఘనంగా నిర్వహించి ప్రతిరోజు సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ%శీ% బైరెడ్డిపల్లి మండలం గౌనీ తిమ్మేపల్లి గ్రామంలో కోడెద్దుల పరుగు పందెంను(జల్లికట్టు) తిలకించడానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎద్దులను పరుగుకు వదిలే ముందు వాటి కొమ్ములకు బహుమతులు కట్టి వదులుతారు. కొమ్ములకు కట్టిన బహుమతులను లాక్కోవడం కోసం ప్రాంగణంలో యువత పోటీ పడుతుంటారు. ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన జల్లికట్టులో ఎద్దులను ఆపే క్రీడల్లో భాగంగా ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.

## మావోయిస్టులకు భారీ షాక్

సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ సమక్షంలో లొంగిపోయిన మావోయిస్టులు

ముంబై జనవరి 1 (నిఘా న్యూస్) మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతమంటేనే మావోయిస్టుల అడ్డ. అలాంటి అడ్డాలో మావోయిస్టులకు బుధవారం గట్టి ఎదురు దెబ్బ తగిలింది. దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకొంది. ఆ క్రమంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తుంది. అలాంటి వేళ మహారాష్ట్రలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో ..మిగతా 2లో






## ఎయిరిండియా విమానాల్లో వైఫై సౌకర్యం

అందుబాటులోకి తెచ్చిన టాటా గ్రూపు

ల్యాప్‌టాప్, ట్యాబ్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వంటి డివైజుల్లో వైఫై సేవలు

2

# ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్



మొదటి పేజీ తరువాయి...

శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా, ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదల్కొందని, ఎవరినీ వదిలిపెట్టబోననిస్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే, నేను అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు. దీపం, నాలుగు వేలు పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.




### 1350 రూపాయలకే 50 కేజీల
## ఎరువుల బస్తా

మొదటి పేజీ తరువాయి...

లక్ష్యంగా పెట్టుకుంది, ఇది రైతులకు గిట్టుబాటు అయ్యేలా ఉంది. బుధవారం కేంద్ర కేబినెట్ జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నిధులు 69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంచింది. ఇటీవల పెరిగిన డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని కేంద్రం భరించాలని నిర్ణయించింది. పెంచిన ధర రూ. 300 భారాన్ని తగ్గించి డీఏపీ బస్తా రూ.1350లకే 50 కిలోల అందించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2025 నూతన సంవత్సరంలో తొలి కేబినెట్ లో రైతు సంక్షేమానికి ప్రాధాన్యనిస్తూ డీఏపీ ఎరువుల సబ్సిడీ రూ.3850 కోట్లు పెంచుతూ ఆమోదం తెలిపింది. ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి 800 కోట్ల కేటాయించింది. 2014 -24 వరకు ఎరువుల సబ్సిడీకి 11.9 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం.

### నూతన సంవత్సరం...
## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

హైదరాబాద్ జనవరి 1(నిఘా న్యూస్) కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాముల్య, కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

హైదరాబాద్ జనవరి 1(నిఘా న్యూస్) టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.



### సైబర్ నేరాలకు
## అడ్డాగా వాట్సాప్
### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 1 (నిఘా న్యూస్) ఇంటర్నెట్ యుగంలో సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. రోజుకో కొత్త పంథాలో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. భారీ లాభాల పేరుతో ఆశజూపడం లేదా డిజిటల్ అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు గుంజుతున్నారు. ఈ మోసాలకు సైబర్ నేరగాళ్లు ఎక్కువగా మెసేజింగ్ ప్లాట్‌ఫాట్ వాట్సప్ నే వినియోగిస్తున్నారట. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఓ నివేదికలో వెల్లడించింది. వాట్సప్ వేదికగా స్కామర్లు ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని హోంమంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆ తర్వాత ఈ జాబితాలో టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ ఉన్నట్లు పేర్కొంది. 2023-24 సైబర్ మోసాల జాబితాను హోంశాఖ తాజాగా విడుదల చేసింది. 2024 తొలి మూడు నెలల్లో వాట్సప్ వేదికగా జరిగిన మోసాలకు సంబంధించి 43,797 ఫిర్యాదులు వచ్చినట్లు ఆ నివేదికలో వెల్లడించింది. ఇక, టెలిగ్రామ్‌లో మోసాలపై 22,680, ఇన్‌స్టా వేదికగా జరిగే నేరాలపై 19,800 ఫిర్యాదులు వచ్చాయని తెలిపింది. ఎనిమిది మంది పాక్ జాతీయులకు ముంబయి కోర్టు 20ఏళ్లు జైలు శిక్ష. ఈ నేరాల కోసం గూగుల్ సర్వీసెస్ ప్లాట్‌ఫామ్‌లను మోసగాళ్లు ఉపయోగిస్తున్నట్లు హోంశాఖ తెలిపింది. కొంతమందిని లక్ష్యంగా చేసుకుని ప్రకటనలు చేసేందుకు గూగుల్ అడ్వర్టైజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా మోసాల కట్టడి కోసం తాము చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. డిజిటల్ లెండింగ్ యాప్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఆయా సామాజిక మాధ్యమాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది.

## నా మీద పెట్టింది.. లొట్టపీసు కేసు

మొదటి పేజీ తరువాయి...



సంగతి అటుంచితే, ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని, వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. నాపై కేసు పెడితే రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి ఒక ముఖ్య మంత్రేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు, వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతు భరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్ లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్, హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల ఏడున కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దా అనే దానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.



### మాజీ మంత్రి పేర్నినాని సతీమణికి
## మరోసారి నోటీసులు

అమరావతి జనవరి 1(నిఘా న్యూస్) మచిలిపట్నం ప్రైవేట్ గోదాం నుంచి రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. నిన్న రాత్రి పోలీసులు పేర్నినాని ఇంటికి వెళ్లగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసు అంటించి వెళ్లిపోయారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బందరులోని ఆర్.పేట పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇదే కేసులో పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. బెయిల్ మంజూరు సందర్భంగా పోలీసుల విచారణకు సహకరించాలని జడ్జి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని విచారించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిన్న పేర్నినానిపై ఏ- 6 నిందితుడని పోలీసులు తాజాగా కేసు నమోదు చేయగా ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్‌లో పేర్నినాని ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన కోర్టు ఈ కేసులో నానిపై వచ్చే సోమవారం ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.




### ఎయిరిండియా విమానాల్లో
## వైఫై సౌకర్యం

న్యూఢిల్లీ జనవరి 1(నిఘా న్యూస్) టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా వైఫై ఇంటర్నెట్ సర్వీసులకు శ్రీకారం చుట్టింది. దేశీయ, విదేశీ విమాన సర్వీసుల్లో ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఎయిర్‌బస్ ఏ350, బోయింగ్ 787-9తో పాటు ఎంపిక చేసిన ఏ321 నియో విమానాల్లో ఈ సేవలు లభిస్తాయి. దేశీయంగా ఈ తరహా సేవలందిస్తున్న తొలి విమాన సంస్థ తమదేనని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో నడుస్తున్న ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ బి787-9 ఎయిర్ క్రాఫ్ట్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎయిరిండియా వైఫై సేవలను అందిస్తోంది. దీనికి కొనసాగింపుగా దేశీయంగానూ ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ల్యాప్‌టాప్, ట్యాబ్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వంటి డివైజుల్లో వైఫై సేవలను ఆనందించొచ్చు. విమానం 10 వేల అడుగుల ఎత్తుకు చేరాక ఈ సేవలు లభిస్తాయి. ఒకేసారి పలు డివైజులను వైఫై కి కనెక్ట్ చేయొచ్చు. తొలుత కాంప్లిమెంటరీగా ఈ సేవలు లభిస్తాయని, త్వరలో మరిన్ని విమానాల్లోనూ ఈ సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

### మేడ్చల్, షామీర్ పేటకు...
## మెట్రో పొడిగింపునకు గ్రీన్ సిగ్నల్

మేడ్చల్ జనవరి 1(నిఘా న్యూస్): హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు)బీ జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్ ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్ లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి' భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. బుధ వారం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కోంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకిం పేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్‌కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు.



## మావోయిస్టులకు భారీ షాక్

మొదటి పేజీ తరువాయి...

తార్కా సిడం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని, అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా, 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణచి వేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టుల బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే, తెలుగు రాష్ట్రాలు, జార[illegible]ండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకు పోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో కూబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కీలక సూచనలు చేస్తున్నారు.

### విశాఖ జైల్లో సెల్ ఫోన్లను
## పాతిపెట్టిన ఖైదీలు

మొదటి పేజీ తరువాయి...

శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యాయో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

చెన్నై జనవరి 1 (నిఘా న్యూస్) అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి. 2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ఫైనాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

### నృత్యాలు చేసిన అయ్యప్ప స్వాములు
### కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం



**పెబ్బేరు, జనవరి 1 (నిఘా న్యూస్):** అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తజన సమూహంతో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుదవారం హరిహర పుత్ర అయ్యప్ప ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్తీక మాసంలో మొదలయ్యే అయ్యప్ప దీక్షను 41 రోజులపాటు నియమ నిష్ఠలతో మాలాధారణ ధరించి 41 రోజుల తర్వాత ఇరుముడి తీసుకొని 50 మంది అయ్యప్ప స్వాములు శబరికి బయలుదేరారు. ఇందులో భాగంగా ఆలయంలో స్వాముల నృత్యాలు,ఆట పాటలు ఆకట్టుకున్నాయి. శబరిమల యాత్ర సందర్భంగా స్వాముల కుటుంబ సభ్యులు, బందువులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. స్వాములకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్పస్వామి ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి యాత్రకు బయలు దేరిన స్వాములు



**ఉప్పల్, జనవరి 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయం ముందు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి ఇరుముళ్ళ కట్టుకొని శబరి అయ్యప్ప స్వామి యాత్రకు బుధవారం బయలుదేరారు. వెయ్యి మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.రమణ గురుస్వామి సన్నిధాన ఆధ్వర్యంలో జరిగాయి. సురేష్ మాధవ్ రమణ శ్రీనివాస్ ఇంకా గురు స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప సన్నిధికి బయలుదేరారు. అయ్యప్ప పడిపూజను బ్రహ్మశ్రీ అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి లక్ష్మీ గణపతి ఆలయ ప్రధాన అర్చకులు పూజా నిర్వహించారు. గురుస్వాములు ఇరుముళ్ళు కట్టారు.

## విలువలకు నిలువుటద్దం కామ్రేడ్ రామారావు



**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** కమ్యూనిస్టు పార్టీ విలువులకు,నిబద్ధతకు రోల్ మోడల్ జే.రామారావు అని సిపిఎం నాయకులు బి.ఆనందరావు అన్నారు. సి.ఐ.టి.యు. కార్యాలయంలో జె.రామారావు 8 వ వర్ధంతి సందర్భంగా బుధవారం బి.ఆనందరావు యన్.గణపతి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేడు మతోన్మాదం,మత తత్వం, ఎదిరించి అభ్యుదయ బావజాలన్ని విస్తరింప చెయ్యడం, కమ్యూనిస్టు విలువలు కలిగి వుండి శ్రామిక ప్రజలు కోసం పనిచేయడమే, రామారావుకి మనం ఇచ్చే నిజమైన నివాలని వారు అన్నారు. ఈ వర్ధంతి లో రామారావు సతీమణి భాగ్యం, యన్.డిల్లి మ్మ,బి. సుగుణవతి, రౌలా జన్ని సరోజినమ్మ, ఇల్లా. హేమలత, జ్యోతి, రామారావు కుమారులు తరుణ్,అరుణ్ ధనం,వైష్ణవి తదితరులు నివాళులు అర్పించారు.

## న్యూ బాబా నగర్ లో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయండి



**పహాడీషరీఫ్, జనవరి 1 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్, సీనియర్ నాయకులు ఆరిఫ్ అలీ అజీమ్ ఖాన్ తదితరులు జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సబితారెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని న్యూ బాబా నగర్ లో బస్తీ దవాఖానాలలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు.




**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మాజీ వార్డు మెంబర్ పోతరాజు దన్ రాజ్ ఆధ్వర్యంలో రక్తదాన, అన్నదానం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, బాణాపురం రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.**

*–తూప్రాన్, జనవరి 1 (నిఘా న్యూస్):*

# ఉప్పల్ లో గాంధీ విగ్రహం పునః ప్రతిష్ట

- **హాజరైన ఎంపీ ఈటల రాజేందర్,**
- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డి**



**ఉప్పల్, జనవరి 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ కాంస్య విగ్రహం పునః ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఉప్పల్ అంటేనే గుర్తొచ్చేది భారత యువజన సంఘం అని, భారత యువజన సంఘం ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు ముందు కొనసాగాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎన్ వి ఎస్ ఎస్.ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వరరావు, పసుల ప్రభాకర్ రెడ్డి, మేకల శిల్పా రెడ్డి, తాడూరి శ్రీనివాస్ ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహా రెడ్డి, భారత యువజన సంఘం ఇన్ చార్జి అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్, సల్లా రాజిరెడ్డి, గుమ్మడెల్లి నారాయణ, బజార్ బద్రీనారాయణ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్, బిక్కుమల అంజయ్య, రమేష్ మహంకాళి లక్ష్మణ్, నరసింహ, బజార్ కృష్ణ గౌడ్, బజార్ రాంరాజ్ గౌడ్, సల్ల రాజిరెడ్డి, ముష్యం శ్రీనివాస్, మేకల మధుసూధుడు, బజార్ మురళి కృష్ణ గౌడ్, చింతల నరసింహ, రాజవర్ధన్, బండి నరసింహా రెడ్డి, బజార్ ప్రేమ్ కుమార్ గౌడ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, బజార్ వేణు గోపాల్, బజార్ సురేష్, భుజేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, అన్న బాలకృష్ణ, రావుల శ్రీనివాస్, రాజ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్, విశ్వనాథ్ సునీల్, బోరంపేట రామరాజు తధితరులు పాల్గొన్నారు.

# జన సేనలో చేరికలు



**అంబర్ పేట, జనవరి 1 (నిఘా న్యూస్):** సనాతన హిందూ దేవాలయ పరిరక్షణ సమితి నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్ యువకులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. తెలంగాణ జనసేన రాష్ట్ర నాయకుడు సురేష్ రెడ్డి ప్రవీణ్ ముదిరాజ్ బృందానికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రత్యేక చట్టాన్ని, బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోరాటంలో తెలంగాణ నుంచి తాము భాగస్వాములమవుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, తూముకుంట నవీన్ కుమార్, మెదల అభిలాష్ గౌడ్, బల్లి లోకేష్, కావలి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ సందర్భంగా.. పుస్తకాలు పెన్నుల పంపిణీ



**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** నూతన సంవత్సర వేడుకల్లో డబ్బు వృథా ఖర్చులు చేయకుండా విద్యార్ధులకు పుస్తకాలు పెన్నులు పంచి పెట్టాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపుని చ్చారు. ఈ మేరకు టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు, పట్టణ అధ్యక్షులు కోళ్ల లావకుమార్ ల ఆదేశాల మేరకు బుధవారం టెక్కలి మండలము భగవాన్ పురం గ్రామం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో టెక్కలి కళింగ వైశ్య సంఘం తరుపున విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,చాక్లెట్ లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగ సుకన్య అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు మెండ దమయంతి ముఖ్య అతిథిగా స్కూల్ కమిటీ అధ్యక్షులు కొర్ను భవాని అతిధిగా పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి కళింగ వైశ్య సంఘం సభ్యులు టి.ఎస్.ఎన్.రమణ, కోరాడ రాంప్రసాద్,కంద్యాన పేర్రాజు, పట్నాన గణేష్, కోరాడ నాగభూషణం, ప్రధాన ఉపాధ్యాయులు మొరం కుమారస్వామి రాజు, సత్తారు పొలినాయుడు మాష్టర్, పోలాకి ఈశ్వర రావు మాష్టర్ తదితరులు పాల్గోన్నారు.

# న్యూ ఇయర్ వేళ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**పెబ్బేరు, జనవరి 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డిసెంబర్ 31 రాత్రి తమ ప్రతాపం చూపించారు. ముందుగానే ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి వార్తా పత్రికలు, సోషల్ మీడియా ద్వార పలు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా మద్యం త్రాగి వాహనాలు నడిపితే, చర్యలు తప్పవన్నారు. డ్రగ్స్ వంటి వాటి జోలికెళ్లినా కొరడా ఝుళిపిస్తామంటూ పోలీసులు సీరియస్ గా చెప్పారు. కానీ అసలే కొత్త ఏడాది రాబోతోంది. సందడి లేకుంటే ఎట్లా అనుకున్నారో ఏమో కానీ, 31 రాత్రి మద్యం త్రాగి బైక్స్, కార్లు నడుపుతూ వాహనదారులు పట్టుబడ్డారు. పెబ్బేరు మండల కేంద్రంలో డిసెంబర్31 మంగళవారం రాత్రి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇలా పెబ్బేరు పోలీసులు మాత్రం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ఏమో కానీ, వారు టెస్ట్ రాసి పాసయ్యారని చెప్పవచ్చు. ఓపిక ప్రదర్శిస్తూ, మందు బాబులకు వారి తరహాలోనే సమాధానమిస్తూ, విధులు నిర్వర్తించారు.పోలీసులు పెద్ద ఎత్తున ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. మద్యం త్రాగి వాహనం నడిపితే, ఎదురుగా వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉంటుందన్న ఆలోచన లేకుండా, హెచ్చరికలు జారీ చేసినప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ లో యువత పట్టుబడడం విశేషం. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు.

## కురుమ సంఘం అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులుగా కడారి అయిలయ్య




**కరీంనగర్, జనవరి 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కరీంనగర్ జిల్లా అడహాక్ కమిటి సమావేశం కురుమ సంఘం భవనంలో రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశములో రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ అనుమతితో అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులుగా కడారి అయిలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కర్రె రాజు కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా కడారి అయిలయ్య కురుమ మాట్లాడుతూ త్వరలో కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశమున్న అన్ని గ్రామాలలో కురుమలను పోటీ చేయడానికి ప్రణాళిక తయారు చేయనున్నా మన్నారు. అధిక జనాభా గల కురుమలు రాజకీయంగా వెనుకబడివున్నామన్నారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉండడం వలన విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక మొదలగు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామన్నారు. 2025లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యక్షంగా పాల్గొని జనాభా ప్రాతిపదికన రావల్సిన వాటా మనం సాధించుకోవల్సిన అవసరమున్నద న్నారు. జిల్లాలోని కురుమలను సమీకరించి, బోధించి ఐక్య ఉద్యమాలతో హక్కులను సాధించడానికి పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశములో రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ కురుమ, యేగుర్ల అశోక్ కురుమ, జల్లా జాయింట్ సెక్రటరీ ఎగిత రవిందర్ కురుమ, జిల్లా సహాయ కార్యదర్శులు మేకల నర్సయ్య కురుమ, జూలపెల్లి రఘునందన్ కురుమ, కోశాధికారి ఎనుగుల కొమురయ్య కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య కురుమ, బైరి మల్లయ్య కురుమ, నీల పద్మ – కుమారస్వామి కురుమ, పెద్ది రజిత – భీమ రాజ్ కుమార్ కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి అధ్యక్షలు కడారి అయిలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ కృతజ్ఞతలు తెలిపారు.

# మాగనూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**నారాయణపేట, జనవరి 1 (నిఘా న్యూస్):** మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



**నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆనందోత్సవాల మధ్య 2025 నూతన సంవత్సర కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు, బైరెడ్డి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీ ఇంటికి చేరుకొని పూల బొక్కెలు, దండలు, జ్ఞాపికలు అందించి శాలువాలతో సన్మానం చేసి నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరుపుకున్నారు.**

*–నంద్యాల, జనవరి 1 (నిఘా న్యూస్):*


## రహదారి భద్రతపై అవగాహన

### మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వాసు దేవరావ్




**పెబ్బేరు, జనవరి 1 (నిఘా న్యూస్):** రహదారి భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు దేవారావ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం పెబ్బేరు పట్టణంలోని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ను తప్పనిసరిగా ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని వాహన దారులకు అవగాహన కల్పించారు. వాన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్ప ఉన్నారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు.

## నేత్ర దానంతో సజీవుడైన శ్రీరామ్మూర్తి



**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం పట్టణం కంపోస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న పేకల శ్రీరామమూర్తి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారి నేత్రాలు దానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు పేకల లక్ష్మణరావు పేకల హేమసుందర రావు, పేకల తేజేశ్వరరావు (సి.ఐ.టి.యు శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి), కుమార్తెలు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకు తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత, సహాయకులు నంది ఉమశంకర్ ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానంపై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు.



**గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీజీ.సుదర్శన్, టీ.శ్రీకాంత్ రెడ్డి,డి రాజుగౌడ్, కె.రాజేష్, ఎన్.సురేష్, హెచ్.మహేష్, నర్సింహ సంపత్ మైతిల్, పవన్, హరి, యాసీన్ సాయి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.**

*–ఉప్పల్, జనవరి 1 (నిఘా న్యూస్):*



**తెలుగు దేశం పార్టీ నాయకులు టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్.పి.భువన్ కుమార్ రెడ్డి ని నగరంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్నేహితులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. భువన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకట, రమేష్ రెడ్డి, బాబు భాస్కర్ రెడ్డి వి ఆర్ సురేష్, హరి, లచ్చి తదితరులు ఉన్నారు.**

*–తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):*



జల్పల్లి మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సబితా రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

*-పహాడీషరీఫ్, జనవరి 1 (నిఘా న్యూస్):*

## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు సన్మానం



**అంబర్ పేట, జనవరి 1 (నిఘా న్యూస్):** రాజ్యసభ సభ్యుడుగా రెండవసారి ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను బీసీ సంక్షేమ సంఘం నాయకుడు దూసరి వెంకట్ గౌడ్ బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ యువజన విభాగం నాయకులు కార్యక్రమంలో పల్ల గొర్ల రాందేవ్ యాదవ్,బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందగోపాల్ రాజేందర్ నీలా వెంకటేష్, మల్లేష్ యాదవ్,నిమ్మల సాయన్న,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**పామర్రు, జనవరి 1 (నిఘా న్యూస్):** నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకుని మొవ్వ ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండేటి ఇందిర, చందు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్ని రంగాల్లో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొండేటి చందు, ఎంపీడీవో జే.విమలా దేవి, మండలంలోని గ్రామాల సర్పంచులు యు టి ఎఫ్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని కొండేటి ఇందిర, చందుని ఘనంగా సత్కరించారు.

## రాజురలో అంజన్న స్వామికి అయ్యప్ప స్వాముల పూజలు



**లోకేశ్వరం, జనవరి 1 (నిఘా న్యూస్):** మండలంలోని రాజుర గ్రామంలో ప్రతిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి అయ్యప్ప స్వాములు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్య స్వాములు 41 రోజు నియమ నిష్టలతో అయ్యప్ప స్వామినే కాకుండా ఆంజనేయ స్వామిని పూజిస్తారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ. నిత్య పూజలో భాగంగా ప్రతి రోజు అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంజన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం గురుస్వాములు స్వాములతో అయ్యప్ప దీక్ష నియమ నిష్ఠలు స్వాములకు వివరించారు. ఈ కార్యక్రమంలో కత్తి స్వాములు గంట స్వాములు గదా స్వాములు పేరు స్వాములు ఉన్నారు.

## నేతల మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు, జనవరి 1 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల మృతి పట్ల ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి బుధవారం తన సంతాపాన్ని తెలియజేశారు. పెద్దపంజాణి మండలం నిడిగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా మృతి చెందారు. అదేవిధంగా పలమనేరు పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు వాసు అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్నాయన స్థానిక నేతలతో కలిసి వారి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలే కాదు సేవా రంగంలోనూ ఏఐటియుసి ముందడుగు

## ఎమ్మెల్యే స్ఫూర్తితో పుస్తకాలు పెన్నులు పంపిణీ

**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇతర విభాగాల్లో ఉన్నటువంటి కార్మికుల పిల్లలకు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు మొదలైనటువంటి స్టేషనరీ కిట్లను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు మాట్లాడుతూ ఏ ఐ టి యు సి మున్సిపల్ యూనియన్ పోరాటాలే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో భవిష్యత్తు తరంలో పారిశుద్ధ కార్మికులు పిల్లలందరూ చక్కగా చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని ఉన్నతమైన వృత్తుల్లో ఉండాలని ఆయన అభిలాషించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పి.సుధీర్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం నగరపాలక సంస్థలో



పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పిల్లలందరికీ అభినందిస్తూనే భవిష్యత్తులో వచ్చినటువంటి ప్రతి ఒక్క సమస్యకు సానుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి, అప్పలరాజు మాట్లాడుతూ యూనియన్లు అంటే పోరాటాలే కాదని సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటాయని, అలాగే హక్కులు బాధ్యతలు మాకు రెండు కళ్ళని,ఆ విధంగానే నూతన సంవత్సరంలోనూ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా



శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గోండు శంకర్ ప్రతి ఒక్క మంచి పనికి శ్రీకాకుళం నగరపాలక సంస్థ, నియోజకవర్గ అభివృద్ధికి సేవా కార్యక్రమాలకు యూనియన్ తరపున నిరంతర సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు కె.వేణుగోపాల్, గురుమూర్తి, ముద్దాడ. రామారావు, డి.రమణ రామచంద్ర, గోపి,అర్జీ. గణేష్,సీతమ్మ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంటరాని వారి ఆత్మగౌరవ పోరాటం




## 1818 నాటి భీమా కోరేగాం సంగ్రామం

**హసన్‌పర్తి, జనవరి 1 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర పూణే పట్టణం లోని భీమా నదిపై 1818 లో ఫిష్వా బ్రహ్మణ సామ్రాజ్య సైనికులు 28 వేల మందిని, కేవలం 500 మంది మహార్ రెజిమెంటల్ సైన్యం 12 గంటల కాల వ్యవధిలో మట్టి కరిపించి బొంద పెట్టి బ్రాహ్మణ సామ్రాజ్యాన్ని బద్దలుకొట్టిన యుద్ధ గాధ మన భీమా కోరేగాం దళిత మృత వీరుల చరిత్ర, అంటరానివారి ఆత్మగౌరవం బానిసత్వంపై తిరుగుబాటని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ కొనియాడారు. బుధవారం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమా కోరేగాం దళిత మృత వీరులకు నివాళులు అర్పించి,మహార్ సైనికుల చరిత్రను కొనియాడారు. ఈ సందర్భంగా రాజేందర్, నరేష్ మాట్లాడుతూ భీమా నది ఒడ్డున కోరే గాం లో జరిగిన యుద్ధ తంత్రాన్ని తెలుసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1 న భీమా కోరేగాం మహార్ మృత వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, వారి త్యాహగాలను దేశ ప్రజలకు వివరించి వెలుగులోకి తెచ్చాడని అన్నారు. నేటికి భీమా కోరేగాం చరిత్ర 2007 సంవత్సరాలు కావస్తున్న వారి చరిత్ర రోజు రోజుకు యుద్ధ గాథలుగా చెప్పుకోవడం దేశంలో అంబేద్కర్ వారుసులకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ నాయకులు చుంచు ప్రశాంత్, కుమారస్వామి, రంజీత్,రాజు,పౌలు,స్వామితదితరులు పాల్గొన్నారు.





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేటర్ బచ్చ రాజు కురుమ నేతృత్వంలో అంబర్ పేట కురుమ సంఘం సభ్యులు బుధవారం వరంగల్ లోని అయినవోలు మల్లన్నకు బోనాలను సమర్పించారు. నూతన సంవత్సరం సందర్భంగా కురుమలు రాజకీయంగా ఎదగాలని మల్లన్నను ప్రార్థించారు. భారీ ఊరేగింపుతో మల్లన్నకు నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో దడిగి నరసింహ, కృష్ణ, కుమార్, డి.నాగరాజ్, బచ్చ శ్రీధర్, బండ నవీన్, బీట్కూరి పురేందర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

*-హైదరాబాద్, జనవరి 1 (నిఘా న్యూస్):*

# శ్రీవారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నాను



## తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):** నూతన సంవత్సరంలో శ్రీవారి ఆశీస్సులు తిరుపతి నియోజకవర్గ ప్రజందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉదయం ఎమ్మెల్యే నివాసం శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలతో సందడిగా మారింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు ఎన్డీఏ కూటమి నేతలు, జనసేన నాయకులు, వీరమహిళలు, ప్రజలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గంగమ్మ గుడి ఆలయ పూజారులు ఎమ్మెల్యేని ఆశ్వీరదించారు. అభివృద్ధి, సంక్షేమం రెండిటిని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాభివృద్ధికి చేపట్టే అన్ని చర్యలు విజయవంతం కావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధితోపాటు తిరుపతి నియోజకవర్గం ఈ నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తిరుపతి మున్సిపల్ మేయర్ కు శుభాకాంక్షల వెల్లువ



**తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్.శిరీషకు బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ నందు జరిగిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## స్వాములకు నిత్యాన్న దానం ప్రారంభం



**అంబర్ పేట, జనవరి 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట పోచమ్మ బస్తీకి చెందిన ఎ.జగదీష్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ప్రారంభమైన ఈ అన్న ప్రసాద కార్యక్రమం ఈనెల 11వ తేదీ వరకు కొనసాగుతుంది. పోచమ్మ బస్తీ లోని స్వామి దయానంద కమ్యూనిటీ హాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని జగదీష్ గురుస్వామి తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్ గురు స్వామి, ఇ.మధు, పి.ప్రసాద్, పి.నవీన్, పి.ఓంకార్, ఎస్.కెమండల్, కెంచె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజలకు చేరువైన కమ్యూనిస్టులు

## సిపిఐ శతవసంతాల వేడుకల్లో భాగం హేమంతరావు




**మధిర, జనవరి 1 (నిఘా న్యూస్):** సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేననీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు.మండల పరిధి మడుపల్లిలో సిపిఐ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీపీఐ శతాబ్ది దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ పతాకాన్ని పార్టీ కార్యాలయం వద్ద భాగం హేమంతరావు ఆవిష్కరించగా,మడుపల్లి మెయిన్ రోడ్ లో ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం స్థూపం వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,మడుపల్లి గచ్చు సెంటర్ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,మడుపల్లి కొత్త కాలనీ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు,మడుపల్లి బ్యాంకు సెంటర్ సిపిఐ స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటి గడ్డగా ఖమ్మం జిల్లా ఖ్యాతి గడిచిందని అమరుల త్యాగాలు అనన్య పోరాటాలు జిల్లాలో ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,వేలాది ఎకరాల భూమి పేదలకు భూమి పంచడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు.వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాలపల్లి ప్రకాష్ రావు, చావా మురళీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు,సిపిఐ నాయకులు, కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మన్నే శ్రీనివాస్, లత దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శబరి వెళ్లే స్వాములకు తల మీద పెట్టుకోవడానికి వీలుగా దుప్పట్లు, ఇరుముడి బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంజాల శేఖర్ గౌడ్ గురు స్వామి, కుమారస్వామి, సతీష్, రాము, జైపాల్, లోకేష్, మోర పండిత్ ముదిరాజ్ గురుస్వామి, వెంకటేష్ ముదిరాజ్ గురుస్వామి, సతీష్ ముదిరాజ్ గురుస్వామి, శివకుమార్ గుప్త గురుస్వామి, ఆవుల రాములు గురు స్వామి బింగి రాజు గౌడ్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 1 (నిఘా న్యూస్):*




తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండ రాంకు తెలంగాణ జన సమితి నాయకు లు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ కోదండను కలిసిన వారిలో ఉన్నారు.

*-ముషీరాబాద్, జనవరి 1 (నిఘా న్యూస్):*

# అయ్యప్పలు ప్రకృతి నియమాలను ఆచరిస్తారు



## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్

**బాలాపూర్, జనవరి 1 (నిఘా న్యూస్):** ఏకభుక్త భోజనం, ఉపవాసం, బ్రహ్మోగడియాల్లో స్నానం, పూజక్రతువు నిర్వహించడం అంతా ప్రకృతి నియమాలను పాటించటమేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 దినాలకు పైగా ఎంతో నిష్టతో ఉండటం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం సమాజానికి ఇస్తున్నారని కొనియాడారు. నిత్య జీవితంలోనూ మంచి అలవాట్లను కొనసాగిస్తే పేరు, ప్రఖ్యాతి, అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని గుర్తు చేశారు. నేడు ప్రజలకు డబ్బు కంటే ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. పూజక్రతువుకు హాజరైన కె ఎల్ ఆర్ ను గురుస్వామి అశోక్ సహా ఇతర స్వాములు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, యెల్మేటి అమరేందర్ రెడ్డి, బంగారు బాబు, శంకర్ గురుస్వామి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్, ఆనందరెడ్డి, సుభాన్ యాదవ్, వెంకటేష్ యాదవ్, నవారు మల్లారెడ్డి, మర్రి లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, నర్సింహా చారి, జి.హనుమంతరావు గురుస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీర్చండి

## ఏఐటీయూసి డిమాండ్




**వేములవాడ, జనవరి 1 (నిఘా న్యూస్):** వేములవాడ ఏఐటీయూసీ అనుబంధ, తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేములవాడ సెంట్రింగ్ సంఘంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరిగా 55 సంవత్సరాలు పైబడిన వారికి ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని, నూతన లేబర్ కార్డులు, పాత లేబర్ కార్డుల పునరుద్ధరణ, డెలివరీ, మ్యారేజ్, సహజ మరణం, ఆక్సిడెంట్ లకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని అన్నారు. మైగ్రేట్ కార్మికుల క్రమబద్ధీకరణ, వారి నుండి స్థానిక కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. భవన నిర్మాణంలో వసూలు చేస్తున్న సెస్ డబ్బులను ఇతర అవసరాలకు వినియోగించవద్దని, కార్మికులకే ఆ డబ్బులు వినియోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు, అధ్యక్షులు గాజుల పోశెట్టి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,ఎల్ల. దేవరాజ్, పరెపెల్లి. అంజి, కుమ్మరి. చిన కొమురయ్య,ఎల్ల. స్వామి,కుమ్మరి.లక్ష్మన్, కోరేపు దుర్గయ్య, సింగారపు స్వామీ, పరెపెల్లి. రాజు,లాల. తిరుపతి తదితర కార్మికులు పాల్గొన్నారు.

# డాక్టర్లలో సేవాగుణం ఓర్పు, సహనం పెరగాలి

- నాంపల్లి ఆరోగ్య కేంద్రంలో న్యూ ఇయర్ వేడుకలు
- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.నాజియా నౌషీన్ సిద్ధిఖా



**నాంపల్లి, జనవరి 1 (నిఘా న్యూస్):** నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఒకరికి ఒకరు నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉత్సాహంతో రోగులకు ఇంకా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య వృత్తిలో సేవా గుణం, ఓర్పు, సహన గుణంకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని గుర్తు చేశారు. నూతన సంవత్సరములో అడుగుపెట్టిన శుభ సందర్భమును పురస్కరించుకుని పైన సూచించిన అంశాలను పాటిస్తూ ఆసుపత్రి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో ఆసుపత్రి లక్ష్యాలను, ఆరోగ్య సేవలను, ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసి ఉన్నత వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ప్రశంసలు పొందుదాము అని వెల్లడించారు. తద్వారా ఇటు నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించిన వారమవుతామని పేర్కొన్నారు. అటు ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేసిన వారమవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**వేములవాడ, జనవరి 1 (నిఘా న్యూస్):** వేములవాడ డివిజన్ లోని చందుర్తిలో బుధవారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి, డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని,ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):** తిరుపతి ప్రెస్ క్లబ్ తెలుగు క్యాలెండర్-2025 ఆవిష్కరణ మహోత్సవం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, జిల్లా అధికారుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, డాలర్ దివాకర్ రెడ్డి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తిరుపతి ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు తపసి మురళి రెడ్డి,అధ్యక్షులు శేషాద్రి యాదవ్, ప్రధాన కార్యదర్శి పద్మనాభం నాయుడు, ఉపాధ్యక్షులు కల్లూరు రంగయ్య, డి.వి.రమణ, గోపినాథ్ రాయల్, పి.ఆర్.ఓ కాణిపాకం హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనగర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




**మౌలాలి, జనవరి 1 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, జై సింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళికృష్ణ, కృష్ణమూర్తి, సీహెచ్ రాజు, బీడీ దాస్, డీఎల్ ప్రసాద్, శేఖర్, కర్ణాకర్, రఫీక్, రమణ గుప్తా, శివ కుమార్ గుప్తా, రంగ సాయి, నారాయణ, రవి ప్రభు, జైపాల్ నాయుడు, బాలరాజు, రామకృష్ణ, వసంతరావు, నరసింహ గౌడ్, హరినాథ్ రెడ్డి, నవీన్, భూపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**తాండూరు, జనవరి 1 (నిఘా న్యూస్):** అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వామితో వేడుకున్నట్లు తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కుమారుడైన సాయి నిఖిల్ ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి మందిరంలో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు పాల్గొని తీర్థ ప్రసాదాన్ని,అన్న ప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించారు. వీరితోపాటు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాలను స్వీకరించారు. అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సరపు శు భాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్ చేగూరి భరత్ కుమార్.

*-అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 1 (నిఘా న్యూస్):*



నూతన సంవత్సరంలో భాగంగా బుధవారం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మడత దంపతులు.

*-ఇల్లందు, జనవరి 1 (నిఘా న్యూస్):*

## న్యూ ఇయర్ వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే



**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి శు భాకాంక్షలు తెలియజేయుటకు అభిమానులు,ప్రజలు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు.అందరి మధ్యలో ఎంజీఆర్ 2025 నూతన సంవత్సర వేడుకలో భాగంగా కేక్ కట్ చేశారు.వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు ఇచ్చి సాలువతో సన్మానించి, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసన సభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు అభిమానులకు, అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని, సుఖసంతోషాలు వారి జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు.

## కేటీఆర్ మల్లారెడ్డిని కలిసిన భాస్కర్ యాదవ్



**మేడ్చల్, జనవరి 1 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డిని బుధవారం మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మేడ్చల్ బిఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్ లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు రాజు(శ్రీనివాస్), కౌన్సిలర్ తుడుం గణేష్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిపై.. మంత్రి ఫరూక్ తో ఎంపీ బైరెడ్డి శబరి సమావేశం




**నంద్యాల, జనవరి 1 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా సమగ్రాభి వృద్ధిపై రాష్ట్ర న్యాయశాఖ, మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం అయ్యారు. బుధవారం సాయంత్రం మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కార్యాలయంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి ఫరూక్ తెలిపిన అనంతరం మంత్రి, ఎంపీ లు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అధిక నిధులు మంజూరుకు కృషి చేద్దాం అన్నారు. ప్రధాన సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజల సమస్యలకు పరిస్కారం చూపుదాం అన్నారు.



ధర్మారం మండలం బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి,ఐతే వెంకట స్వామి సంధన వేణి కొమురయ్య,తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

*-ధర్మపురి, జనవరి 1 (నిఘా న్యూస్):*

# అంబేద్కర్ పై బిజెపి విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిర్పంగి స్వామి




**వలిగొండ, జనవరి 1 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగంపై దళితులపై బిజెపి చేస్తున్న దాడులను తిప్పికొడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో రాజ్యాంగ రక్షణ దళితులపై దాడులను అరికట్టాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో దళితులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని మరొకవైపు భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజల ఆరాధ్యుడుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ ఒక రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగానికి విరుద్ధంగా రాజ్యసభలో మాట్లాడాడని దళితులపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ లు విషపూరితంగా వ్యవహరిస్తున్న పద్ధతి బయట పడిందన్నారు లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కులం మతం దేవుళ్ల పేరుతో బిజెపి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దళితులు బీసీలు అర్థం చేసుకోవాలని రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు తిరగబడాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. అదేవిధంగా దేశంలో అనేకమంది పేదలకు అనేక పోరాటాల ద్వారా సాధించుకుని ఉపాధిని కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. వ్యవసాయ కూలీలకు సక్రమంగా పనులు కల్పించకుండా బడ్జెట్ కేటాయింపులు సరిపోయే విధంగా చేయకుండా కార్మికులను పనులకు దూరం చేసే కుట్రలను వ్యవసాయ కార్మికులు అర్థం చేసుకొని ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జరిగే పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వేముల అమరేందర్, నాయకులు వేముల దావీద్,ఆనంద్, నరసింహనరేష్ కుమార్ ప్రవీణ్ ప్రశాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శబరికి తరలిన అయ్యప్ప స్వాములు



**మద్దూర్, జనవరి 1 (నిఘా న్యూస్):** మండలం లోని అయ్యప్ప స్వాములు బుధవారం శబరికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా 41 రోజుల పాటు కఠిన దీక్షతో పలు ఆలయాల్లోని సన్నిధానాల్లో స్వామి వారిని కొలుస్తూ బజనలు చేశారు.స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి 33 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడులను ఎత్తుకొని ఊరు చివర వరకు ర్యాలీగా వెళ్లారు. కుటుంభ సభ్యులు వారిని సాగ నంపారు. అక్కడినించి స్వాములు పలు వాహనాల్లో శబరికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్వాములు మహేష్, విష్ణు, నరేష్, అంజయ్య, వెంకట్ రాములు కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఫారెస్ట్ పార్క్.. అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**జగిత్యాల, జనవరి 1 (నిఘా న్యూస్):** జగిత్యాల అర్బన్ మండల అంబారీపెట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమంలో భాగంగా 2కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రవి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి ,మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అచ్యుత రావు,కౌన్సిలర్ లు బద్దం లత ,కోలగాని ప్రేమలత, కూతురు రాజేష్,తోట మల్లికార్జున్, కోరే గంగమల్లు,అల్లే గంగాసాగర్, కో ఆప్షన్ సభ్యులు,ఆఫ్ ఆర్ ఓ పద్మ రావు,డి ఆర్ ఓ శ్రీనివాస్, నాయకులు దాసరి ప్రవీణ్,రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి,మహేష్,కూతురు శేఖర్, మనోహర్ జంగిలి శశి భూమయ్య, శ్రీనివాస్ రావు,లవంగ శ్రీనివాస్,మల్లేష్,అంజి రెడ్డి,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బుధవారం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా నూతనంగా చేపట్టబోయే మార్కెట్ పనులకు త్వరగా ఆమోదం తెలపాలని, నూతన మార్కెట్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్టు తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ క్రీడలకు కృష్ణా జిల్లా క్రీడాకారుల ఎంపిక



**గన్నవరం, జనవరి 1 (నిఘా న్యూస్):** జాతీయ స్థాయి మోడ్రన్ పెంటతలాన్ ఛాంపియన్‌షిప్ కు ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ కృష్ణాజిల్లా ఇంచార్జ్, శిక్షకులు ధనియాల నాగరాజు తెలిపారు. జనవరి 3వ, 4వ తేదీలలో నాసిక్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తలగడదీవి కుషాల్, కోట వర్షంత్, డి.రాకేష్, కలవకొల్లు కింగ్ జార్జ్ లు అర్హత సాధించినట్లు నాగరాజు తెలిపారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపికలకు హాజరైన నలుగురు క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ధనియాల తెలిపారు. వీరు జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఇదే ఉత్సాహాన్ని ప్రదర్శించి పథకాలతో తిరిగి రావాలని ఆయన కోరారు.

# రుద్రంగి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**వేములవాడ, జనవరి 1 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గసికంటి రాజు, ఉపాధ్యక్షుడిగా ఎల్లాల నర్సారెడ్డి ప్రదాన కార్యదర్శిగా పీసరి కిషన్ కోశాధికారిగా కత్తి రాజు సహాయ కార్యదర్శి అంబటి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గసికంటి రాజు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని, అలాగే విలేకరుల సమస్యలను పరిష్కరించేదిశగా పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ తిరుపతి, డి.తిరుపతి నేరెళ్ళ శేఖర్ పాల్గొన్నారు.

# రాచకొండ పరిధిలో ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు





**మల్కాజిగిరి, జనవరి 1 (నిఘా న్యూస్):** 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్, ఉప్పల్, పహాడి షరీఫ్, ఎల్బీనగర్, గూడూరు టోల్గేట్ వంటి ప్రాంతాల్లో స్వయంగా పాల్గొని సిబ్బంది, సామాన్య ప్రజలను ఉత్సాహపరిచారు. నూతన సంవత్సర వేడుకలు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ప్రజలు ఉల్లాసభరితంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు అధికారులు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సివిల్, ట్రాఫిక్, షి టీమ్స్ వంటి అన్ని విభాగాల పోలీసు సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేయడం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా జరిగాయని కార్యాలయ సిబ్బంది ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ, ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలిగా రమాదేవి

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ



**బాలాపూర్, జనవరి 1 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలిగా బడంగ్ పేట్ కు చెందిన దుద్దేళ్ళ రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీ కన్వేషన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షురాలి పదవి అప్పగించినందుకు జిల్లా నాయకులకు, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను ఇప్పటికే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సంఘం అధ్యక్షురాలిగా భాద్యతలు నిర్వర్తిస్తున్నానని, జిల్లా స్థాయిలో కూడా మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళల చైతన్యం, అభ్యున్నతి కోసం తనవంతు కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆమె తెలిపారు. మహాసభ కమిటీ, మండల స్థాయి మహిళా సంఘాల సహాయంతో మహిళా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళి జిల్లా సంఘానికి మంచి గుర్తింపు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. జనవరి 5న చంపాపేట్ సామ సరస్వతి గార్డెన్ లో జరిగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆర్యవైశ్యలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 1 (నిఘా న్యూస్):** క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ ఎలెవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు పటాన్చెరు, అమీన్పూర్, జిన్నారం లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అనంతరం విజేతలుగా నిలిచిన నిరంజన్ 11, నిలిచిన కేబీఎన్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

# మత్స్యగిరి నరసింహా స్వామికి పోటెత్తిన భక్తులు



**వలిగొండ, జనవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటపుర గ్రామ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో వేకువ జామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శనాలు చేసుకున్నారు. కోనేరులో చేపలకు స్వామివారి మూడు నామాలు ఉండడంతో భక్తులు చాపలను ప్రత్యేకంగా తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో ఆయన అభిమానులు కార్యకర్తలతో కలిసి వేద మంత్రాలతో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు.**

*–మల్కాజిగిరి, జనవరి 1 (నిఘా న్యూస్):*

# భీమా కోరేగావ్ స్ఫూర్తితో.. కులవివక్ష విముక్తి లక్ష్యంగా పనిచేద్దాం

- భావితరాలకు భీమా కోరెగావ్ చరిత్ర తెలియజేయాలన్నదే ఏఐఎమ్ లక్ష్యం
- అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను



**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** భీమా కోరేగావ్ యుద్ధం స్ఫూర్తితో కుల వివక్ష విముక్తి కోసం పోరాడదామని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను పిలుపునిచ్చారు. దళితుల అణిచివేతలకి వ్యతిరేకంగా గళం ఎత్తుదామన్నారు. భీమా కోరేగావ్ యుద్ధం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దళితుల ఆశా జ్యోతి పి.వి.సునీల్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో శ్రీకాకుళంలో బుదవారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా ఏఐఎమ్ సైనికులు,దళిత సంఘాల జెఎసి నేతలు పూలమాలలు వేసారు.భీమా కోరెగావ్ యుద్ధంలో పోరాటం చేసి మృతి చెందిన యోధులకి నివాళ్ళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను మాట్లాడుతూ కుల వ్యవస్థ,దుర్మార్గపు అణిచివేత,వివక్ష,అంటరాని తనం నుంచి విముక్తి పొందడానికి మహార్ పీడితులు బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారన్నారు. ఈ విజయానికి గుర్తుగా బ్రిటీష్ ప్రభుత్వం కోరేగావ్ వద్ద మహార్ అమరవీరుల స్తూపాన్ని నిర్మించిందన్నారు. భీమా నది ఒడ్డున నిర్మించిన మహార్ వీరుల స్మారక విజయ స్తంభాన్ని 1927లో బాబా సాహెబ్ అంబేద్కర్ సందర్శించే వరకూ భీమా కోరేగావ్ చరిత్ర స్వతంత్ర పోరాటం పేరుతో వక్రీకరణకి గురైందన్నారు. భీమా కోరేగావ్ స్ఫూర్తితో రాష్ట్రంలో దళితులకి జరుగుతున్న అన్యాయంపైనా,అణిచివేతలపై అంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దళితుల హక్కుల పరిరక్షణ కోసం,రాజ్యాంగ కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం అంతా కలిసి ముందుకు సాగాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జెఎసి నేత డా.కంఠ వేణు మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి దశాబ్ధాలు గడుస్తున్నా కుల వివక్ష మాత్రం కొనసాగుతుందన్నారు.కుల వ్యవస్థ ఆధునిక రూపాలు సంతరించుకుని సమాజంలో అన్ని చోట్ల రాజ్యమేలుతుందన్నారు.ఈ క్రమంలో దళితులు అంతా మేల్కొని రాజ్యంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం,కుల వివక్ష,అణిచివేతలకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. భీమా కోరెగావ్ యుద్దాన్ని ఆత్మగౌరవ ప్రతీకగా జరిగిన పోరాటంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రకటించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళారన్నారు. అటువంటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య పద్దతులలో గళం ఎత్తి అణగారిన వర్గాలకి పూర్తి న్యాయం జరిగే వరకూ పోరాటం సాగించేందుకు అందరూ కలసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో యజ్జల గురుమూర్తి,పురుషోత్తం రాంబాబు,సుంకు రమణ,పెయ్యాల చంటి, కొత్తూరు సత్యనారాయణ, అబ్బాస్, అఖిల్, జోగుపాటి వంశీ,మజ్జి గౌతం,చిన్నారావు, దేవా,దేవారికి రాజు,పట్నాన మహేష్, లింగాల మల్లమ్మ,సీర రాజేశ్వరి,ఎడ్ల భాస్కరరావు, గొర్ల ఢిల్లీ రావు, అరుబారికి రామలక్ష్మణ,జోగుపాటి భాస్కర్,చల్ల వీధి శంకర్, అప్పన్న, అంబేద్కర్స్ ఇండియా మిషన్ నాయకులు,సైనికులు, దళిత సంఘాల జెఎసి నేతలు పాల్గొన్నారు.అనంతరం అంబేద్కర్ సూచించిన మార్గంలో భావితరాలు నడవాలని నాయకులు ప్రతిజ్ఞ చేయించారు.

# నరసన్న పాలెంలో నూతన సంవత్సర వేడుకలు

### హాజరైన పామర్రు శాసనసభ్యులు కుమార్ రాజా



**పామర్రు, జనవరి 1 మొవ్వ (నిఘా న్యూస్):** పామర్రు నియోజవర్గం మొవ్వ మండలం నరసన్న పాలెం గ్రామంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా. ఈ సందర్భంగా గ్రామ సమస్యలు తెలుసుకొని గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. పేదల పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్ ఏసీపీగా ఏఎస్పి శుభం ప్రకాష్



**కరీంనగర్, జనవరి 1 (నిఘా న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ లోని రూరల్ డివిజన్ ఏసీపీ గా ఏ.ఎస్.పి.శుభం ప్రకాష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర, వార్ధ జిల్లాకి చెందిన శుభం ప్రకాష్ ఐఐటి ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్ నందు అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ గా కేటాయించబడ్డారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఏ.ఎస్.పి,కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ హెచ్ ఓలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. తమ పరిధిలో జరిగే నేరాలపై చర్చించారు.

# అయ్యప్ప దీక్ష కాలం చాలా పవిత్రమైనది



**లోకేశ్వరం, జనవరి 1 (నిఘా న్యూస్):** మాలధారణ స్వీకరించిన అయ్యప్ప స్వాములకు దీక్ష కాలం ఎంతో పవిత్రమైనదని కనకాపూర్ అయ్యప్ప సన్నిధానం గురుస్వామి ఈర్ల గణేష్ పేర్కొన్నారు. మండల కాలంలో పడిపూజలు పూజలు నిర్వహిస్తూ తమ దీక్షా కాలాన్ని కొనసాగి స్తారని తెలిపారు. కార్తీక మాసం నుండి మకర సంక్రాంతి వరకు శ్రీమణికంఠుని అయ్యప్ప మాల ధరించే భక్తులు నిష్టగా దీక్షను కొనసాగించాలని సూచించారు. సన్నిధానంలో అయ్యప్ప మాల స్వీకరించిన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. అయ్యప్ప మాల ధరించిన వెంటనే ప్రతి ఒక్కరిలో నేను అన్న భావన తొలగిపోయి శారీరకంగా ఉండే పేరు వాటి కోసం ధరించే దుస్తులు, తీసుకునే ఆహారం, శారీరక సౌకర్యాలు, ఆచార వ్యవహారాలు, అన్ని అయ్యప్ప దీక్ష స్వీకరించిన వెంటనే తొలగి పోతాయని తెలిపారు. మాల ధరించిన వ్యక్తిని అంతరార్థనంలో భగవంతుని స్వరూపడిగా జీవులందరిలోనూ దేవుడు ఉన్నాడనే భావనతో స్వామి అని పిలవాలని భక్తులకు సూచించారు. ఆయా గ్రామాల్లో సన్నిధానాలు నెలకొల్పి పూజలు చేస్తున్న భక్తులు నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని తెలియజేశారు. ముఖ్యంగా కన్నె స్వాములు అత్యధికంగా పడిపూజలకు హాజరు కావాలని సూచించారు, తమ జీవితకాలంలో యువకులు తప్పకుండా అయ్యప్ప దీక్షను స్వీకరించి సన్మార్గంలో నడవాలని హితవు పలికారు.

# భద్రకాళిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

### ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వరంగల్, జనవరి 1 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయానికి అమ్మవారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు భక్తులు బారులుతీరారు. భక్తుల సౌకర్యార్థం ధర్మదర్శనం, అతిశీఘ్రదర్శనం, విశిష్ట దర్శనం ఏర్పాట్లతో పాటు భక్తులకు సరిపడు విధంగా ప్రసాదములు తయారీ, మంచినీటి ఏర్పాట్లు తదితర వసతులు ఈ.ఓ శేషభారతి ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ ఏ.సి.పి నందిరాం నాయక్, మట్వాడ సి.ఐ.గోపి, ఎస్.ఐ.నవీన్ కుమార్ తదితర పోలీసు సమన్వయంతో ఎటుంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు పోలీసు సిబ్బందితో భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. బుధవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే దంపతులు తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈఓ శేషభారతి, ప్రధానార్చకులు శేష మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. పూజానంతరం ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# చంద్రగిరిలో న్యూ ఇయర్ సందడి

- టిడిపి కార్యాలయంలో ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు పలువురు శుభాకాంక్షలు.



**తిరుపతి రూరల్, జనవరి 1 (నిఘా న్యూస్):** నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు సమీపంలోని రఘునాథ రిసార్ట్ లో చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంలో న్యూ ఇయర్ సందడి నెలకొంది. బుధవారం రఘునాథ రిసార్ట్ లో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ,చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), సతీమణి పులివర్తి సుధా రెడ్డిలు నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గంలోని చంద్రగిరి, తిరుపతి రూరల్, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టుగలు, ఎర్ర వారి పాలెం, తిరుపతి అర్బన్ మండలాల నుంచి అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులను కలసి దృశ్యాలువులతో, పుష్ప బుట్టలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు నూతన సంవత్సరములు అనంతరం కలిసికట్టుగా పనిచేసే చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని అధికారులు, నాయకులు కార్యకర్తలను కోరుతూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అల్పాహార విందును ఏర్పాటు చేశారు. న్యూ ఇయర్ సందడి కార్యక్రమం మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగింది. నాయకులు కార్యకర్తలు, అధికారులతో టిడిపి నియోజకవర్గ కార్యాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఎం.తిరుమలరెడ్డి, జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి, తానికొండ కేశవ నాయుడు, పాకాల జడ్పిటిసి పద్మజా రెడ్డి, డిపిఓ సుశీల దేవి, తహసిల్దార్ లు కేపీ భాగ్యలక్ష్మి,కే వెంకటరమణ, శివరాం సుబ్బయ్య, రామాంజనేయ నాయక్ అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలోని రుయా ఆస్పత్రిలో ఎముకలు, కీళ్ల విభాగంలోని రోగులకు తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రుయాలో రోగులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు పండ్ల పంపిణీకి పెట్రోలియం కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ కూడా అయిన తిరుపతి ఎంపీని ఆహ్వానించారు. ఇండియన్ ఆయిల్ కేర్స్ కార్యక్రమం కింద రోగులకు పండ్ల పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా రోగులతో ఎంపీ మాట్లాడుతూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటారని రోగులకు ఎంపీ ధైర్యం చెప్పారు. రోగులను త్వరగా కోలుకునేలా చేసేందుకు వైద్యులు, ఇతర సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని గురుమూర్తి కోరారు. రోగులకు పండ్ల పంపిణీ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను ఎంపీ ప్రశంసించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో పాటు, ప్రభుత్వ రంగ చమురు సంస్థల వారికి ఎంపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డివిజనల్ మేనేజర్ రోహిత్ మోహన్, ఇండియన్ ఆయిల్ సిబ్బంది, రుయా హాస్పిటల్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత



**దేవీపట్నం, జనవరి 1 (నిఘా న్యూస్):** అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. వారికి నేనున్నానంటే భరోసా కల్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఎం. రావిలంక గ్రామానికి చెందిన. ప్రబందిక నాగేశ్వరరావు, తిపన్న కన్నాయమ్మల ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా ఖాళీ బుడిదయ్యాయి. కట్టుబట్టలతో నడిరోడ్డు మీద పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు రామసేన సభ్యులు బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, ఇనకోటి బాపన్న దొర, బాధితుల వద్దకు పంపించారు. వారు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయలు, 25 కేజీలు బియ్యాన్ని కంబాల శ్రీనివాసరావు తరపున రామసేన, బిజెపి నాయకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎస్.రాయుడు, బీజేపీ నాయకులు మందపాటి సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మహాన్న దానం



**తూప్రాన్, జనవరి 1 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో గజ్వేల్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ ఆవరణలో వేడుకలను జరిపారు. ఇందులో భాగంగా బర్త్ డే కేకును కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు చైర్మన్ భర్త మామిళ్ళ కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, నేత మహేందర్ రెడ్డి, కొడిప్యాక నారాయణ గుప్తా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, చింతా రవీందర్ రెడ్డి, బాణాపురం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప దేవేందర్ నాగరాజు గౌడ్, ఉమర్, బొల్లు నాగులు తుమ్మెట శ్రీనివాస్, దామోదర్ రెడ్డి టిఎన్.శ్రీనివాస్, దుర్గం నాగేష్ మామిండ్ల శ్రీనివాస్, తిమ్మాపురం నరసింహులు, బాయికాడి వెంకటేష్, అస్నోభాయ్, పిట్ల మల్లేష్, లింగం, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబిత



**బాలాపూర్, జనవరి 1 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం వారు ప్రచురించిన నూతన ఆంగ్ల సంవత్సర కాలమానికను మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సబిత కు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి గుప్త, ప్రధాన కార్యదర్శి ఇరువేంటి సురేష్ గుప్త, కోశాధికారి గందె వెంకటేశ్వర్లు గుప్త, దేవాలయ ట్రస్టు సభ్యులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నాయకుడు జగన్నాథంకు ఆటో కార్మికుల సన్మానం



**తిరుపతి, జనవరి 1 (నిఘా న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలూరు జగన్నాథంకు ఆటో డ్రైవర్లు ఘనంగా సన్మానించారు, బుధవారం స్థానిక శివ జ్యోతి నగర్ ఆటో స్టాండ్ 45 వార్డు ఆటో యూనియన్ డ్రైవర్లు నాగరాజు,కరీం, ఎస్ కె,గౌస్, ముల్లాజ ఖాదర్బాషా, ఇమ్రాన్ లు శివ జ్యోతి నగర్ ఆటో స్టాండ్ వద్ద జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలూరు జగన్నాథంకు శాలవాలు కప్పి పుష్పగుచ్చానందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సహస్ర ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్, జనవరి 1 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాద్ గల స్థానిక అంబేద్కర్ భవన్ బొడ్రాయి దగ్గర సహస్ర ఫౌండేషన్ యజమానులు పోతరాజు రాకేష్ పత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న పేదలను చేరదీసి వారికి భోజన సదుపాయం, చలితో అలమటిస్తున్న పేదలకు దుప్పట్ల పంపిణీ మొదలగు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ క్యాలెండర్ ను హరిహరపుత్ర అయ్యప్ప భక్తమండలి గురు స్వామి కడారి కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుటీర స్వాములు గాలి రాజ్ కుమార్ గుజ్జ శ్రీను ముత్యం రాజు గాలి రజినీకాంత్ ఒంటెల నరేష్ జిర్ర వంశీకృష్ణ జక్కుల శివశంకర్ మట్టేవాడ వంశీ. గుజ్జ స్వామి దార బోయిన ప్రకాష్. గరిగే యుగంధర్ నీలం భార్గవ్ ప్రతాప్ రేవంత్ ముత్యం భరత్ చిట్టి మల్ల వివేక్ శ్రీరామోజు క్రాంతి స్వాములు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో పడిపూజ



**వరంగల్, జనవరి 1 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల కరీమాబాద్ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త బృందంచే బుధవారం (బొమ్మల గుడి) కరీమాబాద్ నందు పడిపూజ కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులు అత్యంత వైభోపేతంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు, వేదమంత్రాలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం, మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమము గురు స్వామి కొమ్మిని రాజేందర్ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కొమ్మిని రాజేందర్, కోదాటి శ్యాము, పొడాల సంపత్ ఒగిలిశెట్టి ప్రవీణ్, షేర్ల శ్రీధర్, కోరే కృష్ణ, ఆలయ ప్రధాన పూజారి శంకర్ శర్మ అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



## న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

### ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి

**ఇల్లందు, జనవరి 1 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో ప్రింట్ చేయించిన. న్యాయవాదుల మరియు కోర్టు కానిస్టేబుల్స్, డివిజన్ పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు గల టెలిఫోన్ డైరెక్టర్‌ని బుధవారం ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి పట్టణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దంతాల ఆనంద్ ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. మును ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, కక్ష దారులకు ఉపయోగపడే సమాచారంతో టెలిఫోన్ డైరెక్టర్‌ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి.ఇందిరా, ఎన్.మల్లికార్జున రావు, పెద్దూరి నర్సయ్య, ఉమా మహేశ్వరరావు, కే. సుధాకర్, సుడిగాలి నరసయ్య, ఎం.సత్య ప్రకాష్, టి.మహేష్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా డియోసెస్ వెస్లీ చర్చి



**మేడ్చల్, జనవరి 1(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా డియోసెస్ వెస్లీ చర్చి వాచ్ నైట్ సర్వీస్ నిర్వహించారు.ఎన్జీవోస్ కాలనీలో నిర్మించిన అతిపెద్ద ఎత్తైన చర్చిలలో ఒకటిగా ప్రసిద్ధి. క్రైస్తవ కుటుంబాలు సమావేశమై, గత సంవత్సరం నుండి తమను, మన దేశాన్ని రక్షించిన దేవుని దయకు సర్వ శక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ లోని లాలాగూడ చర్చి ఇంగ్లీష్ పారిష్‌లోని ప్రిస్‌బైటర్ ఇన్‌ఛార్జ్ ప్రత్యేక స్పీకర్ రెవరెండ్. కె.జేమ్స్ సెసిల్ విక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పవిత్ర బైబిల్‌కు సంబంధించిన ప్రసంగాన్ని అందించారు. కోవిడ్ 19 ప్రమాదకరమైన సంవత్సరాలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచం మొత్తం నిస్సహాయ స్థితిలో ఉండే ధనవంతులు, పేదలు అందరూ కలిసి వారి కుటుంబాలతో వారి స్వంత జీవితం గురించి నిరాశ చెందారని అన్నారు.ఈ సంవత్సరము అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. అనంతరం చర్చి ఆవరణలో సిఎస్ఐ చర్చి యువకులచే క్యాంప్ ఫైర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ వెస్లీ చర్చి ఇన్‌చార్జి ప్రిస్బైటర్, రెవరెండ్.ఎం. జె.ప్రభాకర్, చర్చి కమిటీ సభ్యులు, పసుల ఆడమ్, వై.సుబ్రహ్మణ్యం,సి. ఏ.శ్రీధర్, బొడ్డపల్లి యేసు దాస్, కార్యదర్శి ఎమ్.స్వామి దాస్, కోశాధికారి కట్టా బెన్నెట్ సురేందర్ (బెన్నీ), పెరుమల విద్యా సాగర్ ఆస్తి కార్యదర్శి, బి. భాస్కర్ స్టీవార్డ్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరి మృతి





**అశ్వారావుపేట, జనవరి 1 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బుల్లెట్ బైక్ నడుపుతున్న గాండ్లగూడెం గ్రామానికి చెందిన వాంకతోడు నాగ చైతన్య (17) అనే ఇంటర్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా ,మరోవ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. న్యూ ఇయర్ వేడుకలు జరుగుతున్న సందర్భంలో విద్యార్థి మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి.

# పోలీసుల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం

- తెలంగాణాలో రైతు సంక్షేమం, శాంతి భద్రతలు ఆందోళనకరం
- అరు గ్యారంటీలు అట్ట కెక్కాయి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**సంగారెడ్డి, జనవరి 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణాలో రైతులు, శాంతి భద్రతలు, పోలీసుల సంక్షేమం దిగజారు తున్నాయని మాజీ వ్యవసాయ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని, నేరాల నియంత్రణలో విఫలమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. కేసీఆర్ హయాంలో రైతులకు అందించిన రుణ మాఫీ, రైతు బంధు, ఇతర సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ఎకరానికి 15 వేలు అందజేయలేకపోయిందన్నారు. రుణమాఫీ మాట ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. పత్తి, పసుపు, చెరుకు రైతులకు కావాల్సిన పెట్టుబడుల సహాయం అందడం లేదన్నారు.వానాకాలం, యాసంగి పంటల కోసం ఎకరానికి 15 వేలను వెంటనే ఇవ్వాలి దడి యాండ్. రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి సాయం ఒకేసారి విడుదల చేయాలి. చిన్న, సన్నకారు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు అందించాలన్నారు. శాంతి భద్రతల పరిస్థితి తెలంగాణ రెడ్ జోన్ లో వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేరాలు 23 శాతం పెరిగాయని, రాష్ట్రం ప్రస్తుతం రెడ్ జోన్‌లోకి వెళ్తుందని హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో అత్యాచారాలు 29 శాతం పెరిగాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో దొంగతనాలు 52 శాతం పెరిగి, 634 కేసులు నమోదయ్యాయని తెలిపారు. గంజాయి వంటి నిషేధిత పదార్థాల వినియోగం విపరీతంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసు వ్యవస్థను లోప భూయిష్టం చేస్తుందని తెలిపారు. డయల్ 100, హాక్ ఐ వంటి సేవలను నిలిపివేశారన్నారు. క్రైమ్ సీన్ల వద్ద పోలీసుల చేరికకు 10-15 నిమిషాలు పట్టుతోందన్నారు. పోలీసు సిబ్బందికి అవసరమైన నిధులు, వసతులు సక్రమంగా అందడం లేదన్నారు. పోలీసుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిన 38 మంది అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. తాత్కాలిక అలవెన్సులు, రిటైర్మెంట్ డబ్బులను విడుదల చేయాలి. ఆరోగ్య భద్రత కార్డు కింద మెరుగైన వైద్య సదుపాయాలను అందించాలన్నారు. తెలంగాణ రైతులు, పోలీసుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హరీష్ రావు హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో సాగిన అభివృద్ధిని మళ్లీ సాధించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అరసవల్లిలో రథసప్తమి ఏర్పాట్లపై కలెక్టర్


- ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో అరసవల్లిలో రథసప్తమి వేడుకలు
- రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ప్రభుత్వం


**శ్రీకాకుళం, జనవరి 1 (నిఘా న్యూస్):** రథసప్తమి ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రథసప్తమిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించినందు వలన ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో నిర్వహించనున్న అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి,శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి పరిశీలించి చర్చించారు. వేడుకలకు వచ్చే భక్తులకు తాగునీరు, శానిటేషన్, క్యూ లైన్లు,ప్రసాదాలు పంపిణీ, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారు. అత్యవసర సమయంలో భక్తులు వచ్చేందుకు అసౌకర్యం కలగకుండా డమ్మీ లైను ఏర్పాటు చేయాలని చెప్పారు.మెడికల్ ఏర్పాట్లు ఉండాలన్నారు. భద్రతా ఏర్పాట్లుపై చర్చించారు. దేవాలయంలో భక్తులు వచ్చి పోయే మార్గంను పరిశీలించారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల కేశ ఖండనశాలను తాత్కాలికంగా మున్సిపల్ హైస్కూల్ వద్దకు తరలించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ అధికారులు,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.దేవస్థానం పరిసరాలను పరిశీలించి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు సాయి ప్రత్యూష, రమణమూర్తి, జి. వెంకటేష్, ఉప కలెక్టర్ పద్మావతి,డిఎస్పి వివేకానంద, ఈఈ వై.భద్రాజి, ఆర్ అండ్ బిఎస్ఈ జాన్ సుధాకర్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.వి.వి.ప్రసాద్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్,మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతి శ్రీ, కలెక్టరేట్ ఏఓ సూర్యనారాయణ, దేవదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మందు పార్టీలకు అడ్డాగా ఉప్పల్ మున్సిపల్ స్టేడియం

- ఎక్సైజ్ అనుమతులు లేకుండా మద్యం ప్రవాహం
- ఈవెంట్ నిర్వాహకుల నిర్లక్ష్యం
- గ్రౌండ్ నిండా మందు బాటిళ్లు, చెత్తాచెదారం
- కార్పొరేటర్ల మౌనం పై అనుమానాలు





**ఉప్పల్, జనవరి 1 (నిఘా న్యూస్):** మున్సిపల్ అధికారుల అద్దె కోసం కక్కుర్తి మూలంగా ఉప్పల్ మున్సిపల్ స్టేడియం మందుబాబుల పార్టీ అడ్డాగా మారిపోయింది. ఈవెంట్‌కు అద్దెకిచ్చే ముందు కార్యక్రమాల వివరాలు తెలుసుకోకుండా అద్దెకివ్వడం పట్ల వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెత్త చెదారంగా మారి, ఖాలి మందు బాటిల్ తో దర్శనమిచ్చింది. ఉప్పల్ జీహెచ్ఎంసీ గ్రౌండ్. మంగళవారం రాత్రి ట్రైబ్ ఈవెంట్ ద్వారా న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. న్యూ ఇయర్ కి వెల్కమ్ చెప్పడానికి భారీగా యువత తరలివచ్చారు. ఈవెంట్ కండక్ట్ చేసిన ఆర్గనైజర్స్ ఉప్పల్ జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో చెత్తాచెదారం, మందు బాటిళ్లు, వేస్టేజ్ అలానే వదిలేసి వెళ్లారు. ఉదయం వరకు కూడా లైట్స్ ఆన్ లోనే ఉన్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు అద్దె కోసం కక్కుర్తి పడ్డారు. శుభ్రత విషయంలో జోక్యం చేసుకోలేదని ఉదయం వాకింగ్ చేసే వాకర్స్ నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి చెందిన జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో మందుతో కూడిన ఈవెంట్లకు పర్మిషన్ ఇవ్వడంపై ఉప్పల్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో మున్సిపల్ అధికారులు ఓ ప్రైవేట్ సంస్థకు అద్దెకిచ్చినప్పుడు డీజే వాడి వివాదాలకు కారణమైంది అయినా అధికారుల్లో మార్పు రాలేదు. ఈవెంట్ నిర్వహించిన నిర్వాహకులు ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. బహిరంగంగా అర్ధరాత్రి వరకు గ్రౌండ్లో మద్యం సేవిస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో ఇంత తతంగం జరిగినా కార్పొరేటర్లు స్పందించక పోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉత్తర హైదరాబాద్ మెట్రో లైన్ క్లియర్

### సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రస్తుత శాసన సభ్యులు రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, జనవరి1 (నిఘా న్యూస్):** నార్త్ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్యారడైజ్ నుండి మేడ్చల్ 23 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్ పేట 22 కిలోమీటర్ల వరకు మెట్రో రైలు ప్రాజెక్టు కు నాయకుల ప్రయత్నాలకు మోక్షం లభిస్తుంది. ఇటీవల మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శాసన సభలో డిసెంబర్ 20 వ తేదీన 2 ఫేస్ ఉత్తర హైదరాబాద్ లో మెట్రో కనెక్టివిటీ పై ప్రశ్న కూడ అడిగారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి వినతి పత్రం సమర్పించారు. గతంలో మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ని ప్రత్యేకంగా కలసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు. ఆ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని దరిమిలా ఈ ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు మార్గం సుగమమైందని మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సానుకూలంగా స్పందించి త్వరగా ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రికి మల్కాజిగిరి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న నాటి నుండి ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెట్రో లైన్ పై అనేక రూపాల్లో వారు ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు నాయకుల ప్రత్నాలు ఫలించి ముఖ్యమంత్రి ప్రకటన రావటం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్రికెటర్ వైభవ్‌కు హెచ్సీఏ సత్కారం



**ఉప్పల్, జనవరి 1(నిఘా న్యూస్):** ఐపీఎల్ నిరుడు వేలంలో రూ.కోటి 10 లక్షలకు అమ్ముడై సంచలనం సృష్టించిన 13 ఏళ్ల బిహార్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగనమోహన్ రావు సత్కరించారు. ఉప్పల్ స్టేడియంలోని తన కార్యాలయంలో జగన్‌మోహన్ రావును బిహార్ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాద్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో అదరగొడుతున్న వైభవ్ వచ్చే ఐపీఎల్‌లో సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్ వర్ధమాన క్రికెటర్లు వైభవ్‌ను ఆదర్శంగా తీసుకుని పాఠశాల స్థాయి నుంచే రాణిస్తే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. వైభవ్‌తో పాటు జగన్‌మోహన్ రావును కలిసిన బిహార్ టీమ్ కెప్టెన్ షకిబల్ గని, వికెట్‌కీపర్ బిపిన్ సౌరభ్ తదితరులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ సీఈఓ సునిల్, సీఎఫ్‌సీ క్రికెట్ అకాడమీ మెంటర్ కె.భరణి పాల్గొన్నారు.

# నగరంలో నిషేధిత చైనా మాంజా

- హైదరాబాద్ లో భారీ ఎత్తున చైనా మాంజా అమ్మకాలు
- మాంజా అమ్మితే ఐదు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా
- సంక్రాంతి సందర్భంగా మనుషులు, పక్షుల ఉసురుతీస్తున్న చైనా మాంజా
- ప్రాణాలు పోతున్న పట్టించుకోని పోలీసులు, అటవీశాఖ అధికారులు



హైదరాబాద్, జనవరి 1(నిఘాన్యూస్): రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొన హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో చైనా మాంజా (తంగూన్) అమ్మకాలు యధేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ పండుగ వచ్చిదంటే చాలు పిల్లలు, పెద్దలు ఉత్సహంగా పతంగులను ఎగుర వేయడం పరిపాటి . గతంలో పతంగులు ఎగుర వేయడానికి సదా కాటన్ దారం, ఇక్కడ తయారు చేసిన దేశీయ మంజాను ఉపయోగించేవారు.దీనివలన ఎలాంటి నష్టం ఉండేది కాదు. ప్రస్తుతం పతంగులు ఎగురవేయడానికి చాలామంది చైనామాంజాను వాడుతున్నారు. ఈ మాంజాతో ఇతరుల పతంగులను కట్ చేయడం ఈజీ కావడం, తక్కువ ధరకు లభిస్తుందడంతో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ముడిసరుకుతో తయారుచేసిన చైనామాంజా వైపు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పండుగకు 15రోజుల ముందు నుండే హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో చైనా మాంజా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఈ చైనా మాంజాను దిగుమతి చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. పతంగులు ఎగురవేసే క్రమంలో చైనా మాంజా కారణంగా మనుషులు, పక్షులు ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పతంగులు ఎగురవేసే క్రమంలో ఈ చైనా మాంజా మనుషుల మెడలకు చుట్టుకుని వారు ప్రాణాలు కోల్పోతున్నారు. దీని కారణంగా ఆకాశంలో విహారించే పక్షులు బలవుతున్నాయి. నైలాన్ దారం, గాజు, సీసం పొడితో తయారు చేసే చైనా మాంజాలు మనుషులకు, ఆకాశంలో ఎగిరే పక్షులకు చుట్టుకుని తీవ్రంగా గాయపడటం, చనిపోవడం జరుగుతోంది. రెండేళ్ల క్రితం లంగర్ హౌస్ బ్రిడ్జిపై నుండి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మిలిటరీ జవాన్ మెడకు ఈ చైనా మాంజా చుట్టుకుని ఆయన తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా ప్రతిసారి ఈ చైనా మాంజా కారణంగా మనుషులు,పక్షులు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నగరంలోని సౌత్,వెస్ట్, సెంట్రల్ జోన్ ల పరిధిలో చైనా మాంజా అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సమాచారం ఉన్న నగర పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు.

### చైనా మాంజాతో హానీ..

చైనా మాంజా వాడకం వలన కలిగే నష్టాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2016 జనవరి 13న ఈ మాంజాపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం చైనా మాంజా అమ్మిన వారికి లక్ష రూపాయల వరకు జరిమానాతో పాటు ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తారు. అయితే మొదట్లో చైనా మాంజాపై నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసిన పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయారనే విమర్శలున్నాయి. చైనా మాంజాపై నిషేధం ఉన్న నగ రంలోని మంగల్ హాట్, లంగర్ హౌస్, టోలిచౌకి, కాలాపత్తర్, మీర్ చౌక్, చత్రీనాక, భవానీనగర్, చార్మినార్, శాలిబండా, పురానాపూల్, గుల్జార్ హౌస్, బేగం బజార్, షాహినాజ్ గంజ్, ధూల్ పేట్ , డబీర్ పురా, ఆసీఫ్ నగర్ తదితర ప్రాంతాల్లో వ్యాపారులు చైనా మాంజా పెద్ద ఎత్తున అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

## జనవరి ఐదున హైందవ శంఖారావం

### శంఖారావాన్ని విజయవంతం చేయండని ఇంటింటి ప్రచారం



**గన్నవరం, జనవరి 1 (నిఘా న్యూస్):** ఉంగుటూరు బాపులపాడు మండలం మండలాల్లోని పలు గ్రామాల్లో సమరసత సేవా ఫౌండేషన్ చేపట్టిన ఇంటింటికి హైందవ శంఖారావ ధర్మ ప్రచారం కార్యక్రమం గన్నవరం ఖండ కార్యవాహ ఎదురువాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు జనవరి 5వ తేదీన జరగబోయే "హైందవ శంఖారావం" ఆహ్వాన పత్రికలను గ్రామస్తులకు అందించి వారిని ఆహ్వానించారు. ఆమదాలపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు దాసరి బాలవర్ధన్ రావుని కలిసి ఆహ్వానించిన యస్.యస్.యఫ్ సభ్యులు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విహార్ ఉపాధ్యాయులు (స్టాఫ్) యస్.యస్.యఫ్ సభ్యులు కృష్ణవేణి, మండల సహ కన్వీనర్ పడమట అర్జున్ రావు, సత్యనారాయణ, మలిశెట్టి, హైటెక్ నాని, పలువురు భక్తులు, హైందవ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com